రైతు బిడ్డకు డాక్టరేట్

వెంకటేశ్‌ను అభినందిస్తున్న పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 27: నిరుపేద వ్యవసాయ రైతు కూలీ కుటుంబం నుంచి ఎన్నో కష్టాలు, కన్నీళ్లు అధిగమించిన పీయూ కామర్స్ విభాగం అధ్యాపకుడు ఎం.వెంకటేశ్ ఓయూ నుంచి డాక్టరేట్ అందుకోవడంతో మంగళవారం పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెర్కిబీడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు చంద్రకళ-కురుమూర్తి దంపతుల కుమారుడు వెంకటేశ్ 2018లో సెట్ అర్హత సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ అప్పారావు పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ జిల్లాలో పంటల బీమా, పథకాలపై రైతులకు అవగాహన, ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలపై తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారని తెలిపారు. పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కావడంతో పాటు సదస్సులలో ఉత్తమ పరిశోధక పత్రాలుగా ఎంపికయ్యాయన్నారు. అఖిల భారత అకౌంటింగ్ నిర్వహణ సంస్థకు పాలక మండలి సభ్యుడిగా వెంకటేశ్ వ్యవహరిస్తున్నారు. పీయూ పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, విభాగాధిపతి రాజ్‌కుమార్, అధ్యాపకులు అనురాధ, సురేశ్, రవికుమార్, అర్జున్‌కుమార్, భూమయ్య, ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సిద్ధరామగౌడ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్‌గా నూర్జహాన్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 27 : పాలమూరు విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నూర్జహాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సుజాత డిప్యూటేషన్ పదవీకాలం ముగియడంతో యూనివర్సిటీ అధికారులు నూర్జహాన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమెను పీయూ ఒప్పంద అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పీయూ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధకరించాలని పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌కు ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.

కనులపండుగగా కృష్ణాష్టమి వేడుకలు

ఉట్లు కొడుతున్న కురుమయాదవులు

మక్తల్, ఆగస్టు 27: కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మక్తల్ యాదవ నగర్‌లోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా కనులపండుగగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో పాల ఉట్ల కార్యక్రమం కనులపండుగగా నిర్వహించారు. ఉట్ల సందర్భంగా మక్తల్ కురుమ యాదవులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉట్లను కొట్టారు. అనంతరం వేణుగోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో స్వామివారి పల్లకీసేవ పట్టణపుర వీధుల గుండా కొనసాగింది. అంతకుముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

వెంకన్న ఆలయంలో అఖండభజన

పాలమూరు, ఆగస్టు 27 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రావణమాసం, శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కోటకదిర, ఓబులాయపల్లి భజన మండలి ఆధ్వర్యంలో అఖండభజన నిర్వహించారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఆగస్టు 27: శ్రీకృష్ణజన్మాష్టమిలో భాగంగా మంగళవారం మండలంలోని మందిపల్లి పాతతండాలో గిరిజనులు శ్రీకృష్ణ ఆలయంలో మంగళవారం అర్చకులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

బాలానగర్‌లో..

బాలానగర్, ఆగస్టు 27: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం బాలానగర్‌లో ఘనంగా నిర్వహించారు. అమ్మపల్లి సమీపంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం శ్రీదేవిభూదేవి సహిత లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో డోలారోహణాన్ని నిర్వహించారు. చిన్నికృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mallapolla Narsimulu S/o Kankappa, age 32 years, Occ: Business, R/o H.No.2-53, Bommanpad Vig., Damargidda Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential House bearing No. 1-6/47/3, constructed in residential plots admeasuring 292.44 Sq.Yrds., Assessment No.719, situated at Bommanpad Village, Narayanpet Dist., which is bounded as under: **East:** Dilapidated House of Mallapolla Ramesh, **West:** House of Yerragunta China Narsimulu, **North:** Road, **South:** Road.

MALLIKARJUN B.A. LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Rajamani W/o Late. Masula Ramulu, age 50 years, Occ: Business, R/o H.No.15-57, Brahmanwadi, Kosgi Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential House bearing No.1-63/3, constructed in residential plots No.8 admeasuring 108.00 Sq.Yrds., out of Sy.No.1706/a2/a3 situated at Kosgi Town and Municipality, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.07, **West:** 15" Wide Road, **North:** 15" Wide Road, **South:** Plot No.02.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Hanwada Village కి చెందిన Md. Khadar S/o Md. Buran, aged 27 years, Occ: Business, R/o H.No.4-6/5, Hanwada Village & Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** Mohammed Gouse S/o Mohd Buran, aged 29 years, Occ: Driver R/o H.No.4-6/5, Hanwada Village & Mandal, MahabubnagarDist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి అప్పు విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణ గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు పెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part and parcel of open house plot No.14 part total extent 100 Sq.yards, (83.64 Sq.mts) in Sy.No.770 satuated within the limits of Hanwada Village & Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** 12ft road, **West:** Plot No.2, **North:** plot No. 15 part and 10ft common way, **South:** remaining part of Plot No.14.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Karenagapola Ravi S/o K. Mallikarjun, age 34 years, Occ: Business, R/o H.No.2-4, Mallepalle, Utkoor Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential plot bearing plot No.110, constructed in residential plots admeasuring 154.00 Sq. Yrds., out of Sy.No.918/2/3A, 918/2/2, 918/2/1, 918/2 situated at Makthal Village & Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** 20" Feet Road, **West:** Agriculture Land, **North:** Plot No.111, **South:** Plot No.109.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బెయిల్‌పై హర్షం

- ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరుపై హర్షం
- స్వీట్లు పంచి, పటాకులు కాల్చిన నాయకులు, కార్యకర్తలు

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో జడ్చర్లలో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలమూరు యూనివర్సిటీ ముఖద్వారం ఎదుట నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

మరికల్‌లో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ పీయూ అధ్యక్షుడు గడ్డం భరత్‌బాబు మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమంగా 166 రోజులు అన్యాయంగా జైలులో పెట్టి ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా కవితకు బయటకు వచ్చిందన్నారు. కొంత ఆలస్యమైనా చివరకు న్యాయమే గెలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆమె ఎంతో కీలకపాత్ర పోషించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండగకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కవితక్కకు దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు తిమ్మప్ప నాయుడు, మహానంది, వీరేశ్, నరేశ్, దినకర్, అనిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 27 : లిక్కర్ కేసులో అక్రమంగా ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయగా, సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, మురళి, ఇంతియాజ్, హఫీజ్, వెంకటేశ్, శ్రీను, బాలు, ఇమ్రాన్, సత్యం, కరాటేశ్రీను, ఆంజనేయులు, శంకర్ తదితరులు ఉన్నారు.

హన్వాడలో..

హన్వాడ, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో మంగళవారం మండలంలోని కిష్టంపల్లిలో సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ సరస్వతి అధ్వర్యంలో వరినాట్లు వేస్తున్న కూలీలతో కలిసి సంబురాలు నిర్వహించారు. స్వీట్లు తినిపించుకొని న్యాయం, ధర్మమే గెలించాదని నినదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 27: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టు కాబడిన ఎమ్మెల్సీ కవితకు మంగళవారం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు మురళీధర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మారెడ్డి, మల్లేశ్‌గౌడ్, శాంతకుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ రాజకీయ దురుద్దేశంతోనే కవితను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. చివరకు న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

'కేంద్రం బెదిరింపులు మానుకోవాలి'

మక్తల్, ఆగస్టు 27: కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లోని రాజకీయ నాయకులపై బెదిరింపు దోరణి మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, రాజులఆశిరెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు చేయని నాయకులను తప్పుడు కేసులో బంధించాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన పరిణామాలను చవిచూడాల్సిన పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు.

మరికల్‌లో..

మరికల్, ఆగస్టు 27: లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉన్న కల్వకుంట్ల కవితకు మంగళవారం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొన్నారు. స్థానిక చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పటాకులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్, పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు విష్ణుకాంత్‌రెడ్డి, బాలకృష్ణ, హన్మంతు, సాయితేజ, శ్రీనివాసులు తదితరులు సాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

బాలానగర్, ఆగస్టు 27 : వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, రాజాపూర్ ఎస్సై రవి అన్నారు. మంగళవారం రాజాపూర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఉత్సవాల్లో డీజేలు వినియోగించరాదని, విద్యుత్తు దీపాల అలంకరణ, మైకుల ఏర్పాటు విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇతర మతాలను కించపర్చడం వంటి ఘటనలు రాకుండా చూడాలలన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

బాలానగర్, ఆగస్టు 27; సెప్టెంబరు 7 నుంచి నిర్వహించనున్న గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్సై తిరుపాజీ అన్నారు. మంగళవారం బాలానగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ వర్గాల ప్రజలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

డీజేలకు అనుమతి లేదు..

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 27 : వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం అడ్డాకులలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

సౌత్‌జోన్ యోగా పోటీలకు ఎంపిక

క్రీడాకారులను సన్మానిస్తున్న చైర్మన్, డీఎస్‌వో

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 27 : తమినాడులోని కొనుకొండ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 31వ తేదీన జరగనున్న ఆస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ యోగా లీగ్ సౌత్‌జోన్ గేమ్స్‌కు పాలమూరు పట్టణానికి చెందిన ఇద్దరు యోగా క్రీడాకారులు ఎంపికయ్యారు. జూనియర్ విభాగంలో సుప్రజ, సబ్ జూనియర్ విభాగంలో రిషిక ఎంపికైనట్లు మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం వెల్లడించారు. స్టేడియంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఎస్‌వో శ్రీనివాస్ క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో యోగా స్పోర్ట్స్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ సాయికుమార్, కోశాధికారి సురేశ్, సుపరింటెండెంట్ రాజగోపాల్, అథ్లెటిక్ కోచ్ సునీల్ పాల్గొన్నారు.

పాలకులకు విద్యపై అవగాహన అవసరం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 27 : పాలకులకు విద్యపై అవగాహన, చిత్తశుద్ధి అనివార్యమని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టీఎల్ఎఫ్-పాలమూరు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న ప్రాపంచిక అవసరాలు, ధోరణులకు అనుగుణంగా విద్యా విధానం ఆధునిక పద్ధతులను పునికి పుచ్చుకోవాలన్నారు. నిజమైన ఉత్పాదక రంగం విద్యేనని పేర్కొన్నారు. టీఎల్ఎఫ్ ఏ పార్టీకి సంబంధం కాదని, ఇండిపెండెంట్ సంఘంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ప్రాథమిక విద్యపై తీవ్ర నిర్లక్ష్యం ఉందన్నారు. కార్పొరేట్ విద్యను రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యను హద్దుల్లో ఉంచేలా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ జానయ్య, టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి డెంగీ

ఊట్కూర్, ఆగస్టు 27: మండల కేంద్రంలో రైతు రుణమాఫీ దరఖాస్తులను స్వీకరించేందుకు నియమించిన ఏఈవో చరణ్‌కుమార్ డెంగీబారిన పడిన ఘటన చోటుచేసుకున్నది. గతకొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న అధికారి మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంతో డెంగీ పాజిటీవ్ నిర్ధారణ అయ్యింది. డెంగీబారిన పడిన అధికారి నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. రైతులు రుణమాఫీ దరఖాస్తులను సంబంధిత గ్రామాల ఏఈవోలకు అందజేయాలని ఏవో గణేశ్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు.

రేపు స్పాట్ అడ్మిషన్స్

నారాయణపేట, ఆగస్టు 27: 2024-25 విద్యాసంవత్సరానికిగానూ పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల(బాలికలు)లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ (ఇంగ్లిష్ మీడియం), ఒకేషనల్ (ఇంగ్లిష్ మీడియం) కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 29న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ యాదమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 12, ఒకేషనల్ కోర్సులో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్‌కు హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ టీసీ, బోనాఫైడ్, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లతోపాటు విద్యార్థి ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలు, 5 ఫొటోలు రెండు సెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు. వివరాలకు 9704550219 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 27: ప్రజలు ఆయుష్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని యునానీ మెడికల్ ఆఫీసర్ తయాబా బేగం అన్నారు. మంగళవారం పట్టణంలోని లైన్‌వాడలో ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వయో వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

జడ్చర్లలో సెట్విన్ శిక్షణా కేంద్రం

జడ్చర్ల, ఆగస్టు 27 : జడ్చర్ల మున్సిపాలిటీలో సెట్విన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు జడ్చర్లలో సెట్విన్ శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదన్నారు. ఈ విషయాన్ని సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు.

తల్లీ బైలెల్లినాదో..

బూరెడ్డిపల్లిలో పోచమ్మకు బోనాలు సమర్పించేందుకు ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

మిడ్జిల్ : బోనాలతో ఊరేగింపు..

భూత్పూర్: బోనాలతో గ్రామ మహిళలు, పెద్దలు

జడ్చర్ల, ఆగస్టు 27 : మున్సిపాలిటీలోని బాదేపల్లి పాతబజార్, బూరెడ్డిపల్లి వార్డుల్లో పోచమ్మ బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పూజలు..

మున్సిపాలిటీలోని పాతబజార్ పోచమ్మ ఆలయాన్ని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఆగస్టు 27 : మండల కేంద్రంలో మంగళవారం ఈదమ్మ, పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించి, అమ్మవార్లకు మొక్కలు చెల్లించుకున్నారు. కాడెద్దులతో పోతురాజు విన్యాసాలు, డీజే సౌండ్స్‌తో గ్రామంలో ఊరేగింపు చేపట్టారు.

దేవరకద్ర, కౌకుంట్లలో..

దేవరకద్ర/రూరల్(కౌకుంట్ల), ఆగస్టు 27 : కౌకుంట్ల మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపు చేపట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అలాగే చౌదర్‌పల్లి, గుడిబండ, డోకూరు తదితర గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, ఆగస్టు 27 : మున్సిపాలిటీతోపాటు మండలంలోని కొత్తమొల్గర, పాతమొల్గర, కరివెన, తాటిపర్తి, పోతులమడుగు, కొత్తూర్ గ్రామాల్లో పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్లు నాగమ్మ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్త జిల్లాలో పనిచేయడం అదృష్టం

- నారాయణపేటపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
- అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్‌కు సన్మానం

నారాయణపేట టౌన్, ఆగస్టు 27: కొత్త జిల్లాలో పనిచేసే అవకాశం రావడం అదృష్టమని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. కొత్త జిల్లాకు అదనపు కలెక్టర్‌గా వచ్చి రెండేండ్లపాటు జిల్లా అభివృద్ధిలో మయాంక్‌మిట్టల్ తనవంతు పాత్ర పోషించారన్నారు. రెండేండ్లలో ఏడాదిపాటు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. వెనుకబడిన పేట జిల్లాలో పనిచేయడానికి అధికారులు ఎవరూ ఆసక్తి చూపరని, ఇలాంటి జిల్లాలో రెండేండ్లు పనిచేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను పట్టణ ప్రాంతాల్లో అమలు చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రైనీ కలెక్టర్ గరీమానరుల మాట్లాడుతూ.. శిక్షణలో ఉన్న తనకు అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో కలిసి పాఠశాలలు, దవాఖానలు తనిఖీ చేయడంతో కొంత అనుభవాన్ని నేర్పిందన్నారు. పలువురు అధికారులు ఆయన జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్‌ను పూలమాల, పూలబొకే, శాలువాతో సన్మానించారు. కార